## అత్యంత భక్తిశ్రద్దల నడుమ చక్రస్నానం





**బుచి ్చ మార్చి 12 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం లోని రామకృ ష్ణానగర్‌లో కొలువువైవున్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వ రసా ్వమి వారి సన్నిధిలో జరుగు తున్న బ్రహ్మోత్స వాలలో భాగంగా మంగళవారం స్వామి వారికి చక్రస్నానం అత్యంత భక్తి శ్రద్దల నడుమ నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. చక్రస్నానం సమయంలో గోవిందనామాలు మారు మ్రోగాయి. కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చక్రస్నానం గురించి అర్చకులు నరసి ంహాచారి, చంద్రస్వామి భక్తులకు వివరించారు. ఉభయకర్తలుగా గాదంశెట్టి వెంకటేశ్వర్లు-ఉమ, కనిగెల్పుల సురేష్ బాబా- సప్న వ్యవహారించారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని చక్రసాన్న సమయంలో గోవిందనామాలు జపించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్-2 సద్వినియోగం చేసుకోండి

**నెల్లూరు కార్పొరేషన్, మార్చి 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 13-03-2024 బుధవారం నాడు స్థానిక రామచంద్రాపురం, కపాటిపాలెం వెంగమాంబ వీధి-2, ఆకుటోత, చంద్రమోళి నగర్, రైతు బజార్ రోడ్డు, జనార్థన్ రెడ్డి కాలనీ, రామ మూర్తి నగర్, మల్లికార్జున పురం వైఎస్సార్ పట్టణ ఆరోగ్య సురక్ష ఫేస్-2 వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్-2 కార్యక్రమ సర్వేక్షణకై నగర పాలక సంస్థ అధికారులతో ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో వార్డు వలంటీర్లు, వార్డు సచివాలయ కార్యదర్శులు, వార్డు హెల్త్ కార్యదర్శులు, మెడికల్ అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్లను సమన్వయం చేసుకుంటూ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వార్డు వాలంటీర్లు తమ పరిధిలోని గృహాలకు డోర్ టు డోర్ పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని, బృందాల ప్రతినిధులంతా పర్యవేక్షించాలని, కమిషనర్ సూచించారు.
సమీప పట్టణ ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించే తేదీలను ప్రజలకు తెలియజేసి, వైద్య సేవలు అవసరమైనవారు శిబిరానికి వచ్చేలా అన్ని చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా పరీక్షలు, మందులు, ఉచిత వైద్య సేవాలపై అవగాహన పెంచాలని సూచించారు. శిబిరాల్లో రిజిస్టేషన్ కౌంటర్, హెల్ప్ డెస్క్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మెడిసిన్ డిస్ట్రిబ్యూషటింగ్ కౌంటర్, సేవలు పొందుతున్న వారి సమగ్ర వివరాలను పొందపరచాలని అధికారులకు కమీషనర్ సూచించారు.

## నేడు రాష్ట్రష గవర్నర్ అబ్దుల్ నజీర్ నెల్లూరు రాక



**నెల్లూరు అర్బన్, మార్చి12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ బుధవారం నెల్లూరు నగరానికి విచ్చేయనున్నారు .బుధవారం మధ్యాహ్నం 1:40గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి హెలికాప్టర్లో బయలుదేరిన గవర్నర్ 2:55గంటలకు నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ నుండి మినర్వా గ్రాండ్ హోటల్‌కు చేరుకుంటారు. 3:35గంటలకు మినర్వా నుండి బయలుదేరి మధ్యాహ్నం 3:40గంటల నుండి 5:10గంటల వరకు శ్రీ వెంకటేశ్వరా కస్తూర్బా కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను గవర్నర్ పరిశీలిస్తారు. లబ్దిదారులకు రుణాలు మంజూరు పత్రా లు, ఆయుష్మాన్ హెల్త్‌కార్డులు, ఐఐఈకిట్లు, మెగా చెక్కును గవర్నర్ అందజేస్తారు. అనంతరం పోలీస్ పరేడ్ మైదానం చేరుకుని హెలికాప్టర్లో గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు.

## మసీదుల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ పనులు

**నెల్లూరు కార్పొరేషన్, మార్చి 12, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి, కమిషనర్ వికాస్ మర్మత్ ల ఆదేశాల మేరకు రంజాన్ పండుగ నేపథ్యంలో నెల రోజులపాటు జరగనున్న ఉపవాస దీక్షలకు మసీదుల వద్ద అవసరమైన పారిశుద్ధ్య నిర్వహణ పనులను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని ఆరోగ్య శాఖాధికారి వెంకటరమణ తెలిపారు. స్థానిక చిన్న బజార్, శిఖరం వారి వీధి, పడారుపల్లి ప్రాంతాల్లోని మసీదుల వద్ద జరుగుతన్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను డాక్టర్ మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మసీదుల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచి, స్థానికంగా బ్లీచింగ్, సున్నం చల్లే పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పందులు, వీధి కుక్కలు నియంత్రనకై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దోమల నిర్మూలనకై ఫాగింగ్, మందు పిచికారి, క్రమం తప్పకుండా చేయిస్తున్నామని డాక్టర్ వెల్లడించారు. నిషేదిత ప్లాస్టిక్ ఉత్పత్తులు విక్రయాస్తే కఠిన చర్యలుపర్యావరణ పరిరక్షణకై ప్రభుత్వం నిర్దేశించిన 130 మైక్రోన్ల కన్నా తక్కువ స్థాయి ప్లాస్టిక్ ఆధారిత ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి వెంకటరమణ హెచ్చరించారు. స్థానిక పెద్ద బజార్, స్టోన్ హౌస్ పేట తదితర ప్రాంతల్లో ప్లాస్టిక్ ఉత్పత్తుల దుకాణాలపై మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడుల్లో నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను గుర్తించి 35 కిలోగ్రాములను సీజ్ చేశారు. దుకాణాల యజమానులకు 20 వేల రూపాయల జరిమానా విధించి, మరోసారి నిషేధిత ఉత్పత్తుల విక్రయాలు జరిపితే దుకాణాలను శశ్వతంగా సీజ్ చేస్తామని హెచ్చరించారు. నిషేధిత ఉత్పత్తుల తయారీ, రవాణా, నిల్వ, విక్రయం, కొనుగోలు చట్టవ్యతిరేకమైన చర్యలని ప్రజలంతా అవగాహన పెంచుకుని, బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు. నిషేధిత ఉత్పత్తులపై తమకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ తెలియజేసారు. ఈ దాడుల్లో నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేడుకగా శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి పుష్పయాగం



**బుచ్చి మార్చి 12 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో వేడుకగా పుష్పయాగం నిర్వహించారు. రకరకాల పుష్పాలు తీసుకొని వచ్చి స్వామి వారికి అభిషేకించారు. పెద్దఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉభయకర్తలుగా ఆదూరు పూర్ణచంద్రరావు, హరిణి కుటుంబసభ్యులు వ్యవహారించారు. పుష్పయాగంలో అర్చకులు పుష్పయాగం యొక్క విశిష్టతను గురించి వివరించారు. తిరుమల కొండపైన వికసించిన ప్రతి పుష్పం, స్వామి వారి సన్నిధానినికి చేరిన ప్రతిపుష్పం తామెంతో పుణ్యం చేసుకున్నామని ఆనందపడుతాయని అన్నారు. అలాగే ఈ పుష్పయాగంలో స్వామి వారి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి పుష్పం, ప్రతి ఒక్కరు ఎంతో పుణ్యం చేసుకున్నవారేనని అర్చకులు వివరించారు. నరసింహాచారి, చంద్రస్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పుష్పయాగం అనంతరం భక్తులకు పుష్పాలు అందజేశారు. కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు.

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## ఓటరు అవగాహన పోస్టర్లు ఆవిష్కరించిన ఆర్.ఓ.

**నెల్లూరు కార్పొరేషన్, మార్చి 12, ప్రభాతవార్త:** జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎస్‌విఇఇసి ప్రోగ్రామ్-2024 కార్యక్రమంలో భాగంగ రిటర్న్ అధికారి వికాస్ మర్మత ఎన్నికల అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాల యంలోని కమిషనర్ ఛాంబర్ లో మంగళవారం జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో "ఓటు వేయడం మన హక్కు, యువత మేల్కొనండి, చైతన్య వంతమైన ప్రజాస్వామ్యం కోసం" ఓటరు అవగాహన పోస్టర్లను ప్రదర్శించారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు ఓటును వినియోగించుకునేలా అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్త ృతం చేయాలని రిటర్నింగ్ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద, ఏ.ఈ.ఆర్.ఓ వెంకటేశ్వర్లు, టిపి.ఆర్.ఓ ప్రసాద్, ఎన్నికల విభాగం సిబ్బంది చక్రపాణి పాల్గొన్నారు.

## జడ్‌పీలో ఏడుస్థాయి సంఘాల సమావేశం



**నెల్లూరు అర్బన్, మార్చి12, ప్రభాతవార్త :** జిల్లాపరిషత్ కార్యాలయంలో మంగళవారం స్థాయి సంఘాల సమావేశం నిర్వహించచడం జరిగింది. ఈ కార్యక్రమంలలో మొత్తం 7స్థాయి సంఘసమావేశం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు కొనసాగాయి. స్థాయి సంఘాల సమావేశంను జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఆనం అరుణమ్మ ,వైస్‌చైర్మన్ రాపూరు జెడ్పీటీసీ సభ్యులు చిగురుపాటి ప్రసన్న, అధ్యక్షత వహించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌శాఖతో సమీక్ష, గ్రామీణ పారిశుద్యశాఖతో సమీక్ష, జిల్లా పరిశ్రమల కేంద్రంతో సమీక్ష, జిల్లా ఉద్యానవనశాఖతో సమీక్ష, శిశు సంక్షేమ పథకాల విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధులు సంక్షేమశాఖ జిల్లా పౌరసరఫరాల శాఖ, నీటి పారుదలశాఖ ,నీటి యాజమాన్య సంస్థ ఈ 7స్థాయి సంఘాల సమావేశంకు హాజరై వారి విభాగానికి సంబంధించి అనేక అంశాలను వాటి ప్రస్తుత ప్రగతి గూర్చి హాజరైనసభ్యులకు వివరించారు. ఈ సమావేశానికి జిల్లాప్రజాపరిషత్ డిప్యూటీ సీఈఓ భూపతి చిరంజీవి, జెడ్పిటిసిలు, నెల్లూరు, తిరుపతి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్ అభివృద్ధి మా బాధ్యత-విపిఆర్

**నెల్లూరు రూరల్, మార్చి 12, ప్రభాతవార్త:** కోడూరుపాడు పసుపుమయ్యింది. భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కిక్కి రిం పోయింది .కోడూరుపాడులో నెల్లూరు టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పరిచయ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు భారీగా రావడంతో తెలుగుదేశం జెండా రెపరె పలాడింది. ముందుగా కోడూరు కమాలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కోడూరుపాటులో ఏర్పాటు చేసిన పరిచయ వేదిక సభ ప్రాంగణానికి చేరుకున్న రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గిరిధర్‌రెడ్డికి, ఇతర ముఖ్య నాయకులకు, నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలతో వారిని సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇంతమంది జనాల మధ్య ఈ రోజు కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉంది. తాను రాజకీయాల్లోకి వచ్చింది ప్రజాసేవ కోసమేనన్నారు. నెల్లూరు రూరల్ లె అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశమన్నారు. తాను ఎవరని విమర్శిం చే వ్యక్తిని కాదని, తనను ఎవరైనా విమర్శిస్తే భగవ ంతుడే చూసుకుంటాడని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని తప్పకుండా ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రానికి భవిష్యత్తు, అభివృద్ధి ఉంటుందన్నారు. తాను కూడా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాని, తప్పకుండా సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. రూరల్‌లో కొత్తకాలువ కుడితిపాలెం రోడ్డు దారుణంగా ఉందని తన దృష్టికి వచ్చిందన్నారు. పొర్లకట్టలు కూడా దెబ్బతిన్నాయని తెలిసిందని, ఎంపీగా ఎన్నికైన వెంటనే ఆ రభవారిని బాగు చేసిన తర్వాతనే మళ్లీ ఇక్కడికి వస్తానని ప్రకటించారు. తాను, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇక ఇటీవల తనతోపాటు నడిచిన కోడూరు కమాలకర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందిం చారు. తనను నమ్మి తనతో నడిచిన కమలాకర్ రెడ్డికి మద్దతుగా నిలుస్తామని ఈ సందర్భంగా ప్రక టించారు. కార్యక్రమంలో కేతంరెడ్డి, వినోద్ రెడ్డి దాట్ల చక్రవర్దన్ రెడ్డి ,రాజా నాయుడు, జయరాం రెడ్డి ,జబ్బర్, చిరంజీవి గౌడ్, నాయకులు, కార్యకర్తలు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా ప్రమాణాలు తప్పక పాటించాలిసీ ఈఓ జిజేరావు

**ముత్తుకూరు, మార్చి12, ప్రభాతవార్త :** భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జిజేరావు పేర్కొన్నారు. ఆదాని కృష్ణపట్నం పోర్టులో మంగళవారం సాయంత్రం 53వ జాతీయ భద్రత వారోత్స వాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి కార్మికులు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలు పాటించాల్సి న అవసరం ఎంతైనా ఉందని భద్రతతోనే జీవితం ఆధారపడి ఉటుందని తెలిపారు. భద్రతపై ఎవరు అశ్రద్ధ చేయకూడదనిసూచించారు. 1972నుండి జాతీయ భద్రత దినోత్స వాలను నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పనిచేసే ప్రాంతంలో భద్రతా ప్రమాణాలు పాటించకుండా పనిచేయడం వలన ఉద్యోగులు, కార్మికులతో పాటు సంస్థకు మంచిదికాదని, మీ భద్రతకు మీరే బాధ్యత తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. భద్రత ఆరోగ్య పర్యావరణ పరిరక్షణ కోసం ఆదాని కృష్ణపట్నం పోర్టు నిరంతరం కృషి చేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పోర్టులో నిరంతరం భద్రతపై పర్యవేక్షణ జరుగుతూనే ఉంటుందన్నారు. ఈ భద్రత వారోత్స వాల్లో భాగంగా వారంరోజులపాటు పోర్టులో అన్ని విభాగాల్లో భద్రత ఆరోగ్య పర్యా వరణంపై అవగాహన సదస్సులు నిర్వహించి ప్రతి ఒక్కరిలో భద్రత ఆరోగ్య పర్యావరణంపై అవగ ాహన కల్పించడం జరిగిందన్నారు. జాతీయ భద్రత వారోత్స వాల్లో భాగంగా భద్రతా అంశాలపై పలు రకాల పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి సర్టిఫికెట్లును, ప్రోత్సా హకాలను అందించడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో సీఈఓ జిజేరాజన్‌బాబు, అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి.వేణుగోపాల్, సేఫ్టీ హెడ్ రామకృష్ణ ,వివిధ విభాగాల హెచ్‌ఓడిలు ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు..



## అట్టహాసంగా వైసిపి 14వ ఆవిర్బవ దినోత్సవం

**నెల్లూరు రూరల్ ప్రభాతవార్త మార్చి 12 :** ప్రతి ఒక్కరికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించడంలో సూపర్ సక్సెస్ సాధించిన ఏకైక ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని జిల్లా పార్టీ అధ్యక్షుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. నెల్లూరు నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో వైసిపి 13 వసంతాలు పూర్తి చేసుకుని 14 వ ఏట అడుగు పెట్టిన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో వైయస్సార్సిపి జెండాను మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారుగదివంగత నేత వైఎస్ రాజశఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన కోవిడ్ లాండి వచ్చి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడిన జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఒకవైపు సంక్షేపం మరోవైపు అభివృద్ధికి ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రజాసేవ చేస్తూ అన్ని ఆటంకాలను అధిగమించి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరపాలన సాగించారని అలాంటి మన నాయకుడ్ని మరోసారి సీఎంగా చేసుకోవాల్సి న బాధ్యత మనందరి మీద ఉందని ఆయన తెలిపారు. 151 ఎమ్మెల్యేలు 22
ఎంపీ సీట్లు గెలుచుకుని తారుగులేని శక్తిగా ఎదిగిన జగన్మోహన్ రెడ్డి, రాబోయే ఎన్నికల్లో మరింత ఎక్కువగా సీట్లు సాధించేలా చేసి ప్రత్యర్థుల గుండెల్లో వణుకు పుట్టేలా చేసి చూపిస్తామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఏర్పడినప్పటి నుంచి యువ నాయకుడు జగన్మోహన్ రెడ్డి పార్టీ కోసం శక్తి అంచన లేకుండా కృషి చేస్తున్నాడని అలాంటి నాయకుడిని వెంట మేము ఉపయోగించడం చాలా ఆనందంగా ఉందని మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నరనరాలలో జన్మించకపోయిన జగన్మోహన్ రెడ్డి పట్టుదల నాయకత్వ లక్షణాలు చూసి పదవులను వదిలి జగన్ తో నడిచామన్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి పొత్తు పెట్టుకుని ఎన్నికల్లోకి ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ఆయన ఎద్దేవా చేశారు. ఏడుకొండల వెంకన్న సాక్షిగా ప్రత్యేక హోదా ఇస్తానని చెప్పిన మోడీ ఇచ్చిన హామిని గాలికి వదిలేసి ఇప్పుడు ఎలా ఓట్లు అడుగుతారని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ జన్మహక్కు ప్రత్యేక హోదా అని పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసి విశాఖ రైల్వే జోన్ ప్రకటించి మోడీ ప్రభుత్వం ఎన్నికల్లోకి రావాలని మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు నమ్మి మోసపోవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి, ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి, నగర పార్టీ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మోయిళ్ల, గైరీ, విజయ డైరీ చైర్మన్ కొండ రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పాలెం విజయ కుమార్ రెడ్డి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు



## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉంది

**కోవూరు, మార్చి 12 ప్రభాతవార్త :** ఆరుగాలం కష్టించి పనిచేసి పంటలు పండించిన రైతాంగం విషయంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ, చెర్లోపాలెం పంచాయతీలో 66 లక్షల వ్యయంతో నిర్మాణాలు చేపట్టిన మూడు రైతుభరోసా కేంద్రాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి సచివాలయం పరిధిలో రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాల్లో వస్తున్న నూతన మార్పులు, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించేలా వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం వ్యవసాయం సాగు చేసే రైతులకు ముఖ్యమంత్రి రైతుభరోసా ద్వారా వారి వారి ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర అందించేలా ప్రత్యేక దృష్టి ప్రభుత్వం సారిస్తుందన్నారు. గతంలో వ్యవసాయానికి ఆశించిన మేర విద్యుత్ సరఫరా అందేది కాదన్నారు. ప్రస్తుం 9 గంటల పాటు నిరాటంకంగా రైతులకు ఉచిత విద్యుత్ ను అందిస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు. ముఖ్యంగా రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర వచ్చేంత వరకు గోదాముల్లో ఏర్పాటు చేసే అవకాశం కూడా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తానంటే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విద్యుత్ తీగలు గుడ్డలు ఆరేసేందుకే ఉపయోగపడతాయని ఎద్దేవా చేసిన విషయం రైతులు మరిచి పోలేదన్నారు. ప్రస్తుతం తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకుని ప్రజారంజకమైన పరిపాలనను ముఖ్యమంత్రి కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంతకుమార్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు కళ్యాణి, విజయసేనారెడ్డి, నేతలు చిరంజీవి, అంజన్‌రావు, వైసీపీ విభజన విభాగం జిల్లా కార్యదర్శి సాయియశ్వంత్‌రెడ్డి, జగదీష్, శేఖర్‌స్వామి, నాగార్జున, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, నందగోపాల్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, వివిధ శాఖల ఏఈలు పరమేశ్వరలింగం, జగదీష్, మాధవయ్య, రమేష్‌బాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు ఉన్నారు.



## వైసీపీ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు



**సైదాపురం, మార్చి 12, ప్రభాతవార్త** : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఈ పథకాలన్ని కొనసాగాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని మండల వైసీపీ అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని చాగణం గ్రామంలో ఉన్న ఓ కళ్యాణ మండపం నందు 4వ విడత వైఎస్సార్ చేయూతకు సంబంధించి లబ్దిదారులకు మంగళవారం చెక్కును అందించారు. ఈసందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ సైదాపురం మండలంలో వైఎస్సార్ నాల్గో విడతకు సంబంధించి 2902 మంది లబ్దిదారులకు రూ.18750 చొప్పున మొత్తం రూ.5,44,13000లను జగనన్న ప్రభుత్వం వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. నాలుగు విడతలకు సంబంధించి ఒక్కొక్క లబ్దిదారునికి రూ.75వేలను ఇవ్వడం జరిగిందని అన్నారు. లబ్దిదారులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మళ్ళీ కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాధమ్మ, ఏవో పురుషోత్తం శివకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరదబండి ప్రభాకర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు శివకుమార్ నాయుడు, నాయకులు కమలపూడి సుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, అగ్గిరాజు, రామ్‌గోపాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, వరప్రసాద్‌రాజు, విజయభాస్కర్‌రెడ్డి, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలు పరిశీలన



**సైదాపురం, మార్చి 12, ప్రభాతవార్త** : మండల పరిధిలోని కొమ్ము పాడు, మర్లపూడి గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయాధికారి హైమావతి మంగళవారం పరిశీలించి పలు రి కార్డులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పం డించే రైతులు వరి చివరి దశలో ఉంది కనుక వరి తరువాత అదే తేమతోటి పెసర పంటను సిఫార్సు చేయడం జరిగిందని తెలి పారు. ఆ తేమ పెసర పంటకు అనువుగా ఉంటుందని అలాగే ఆరు తడి పంటలు కనుక 1,2 నీటిని తడిపితే సరిపోతుందని కనుక రై తులు మినుము, పెసర పంటలను వరి తరువాత వేయడం వలన ఆర్థికంగా మంచి లాభదాయకం ఉంటుందని తెలిపారు. ఆమె వెంట అగ్రికల్చర్ అసిస్టెంట్ మదన్, రైతులు ఉన్నారు.

## ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**మనుబోలు, మార్చి 12, ప్రభాతవార్త** : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు మంగళవారం ఉదయం ఎన్ఎస్ఆర్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో (అక్కంపేట)నారపరెడ్డి కిరణ్‌కుమార్ దాతృత్వంతో పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. మనుబోలు బాలుర హైస్కూల్ పేరెంట్స్ కమిటీ సభ్యులు అనుమల ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు కిరణ్‌కుమార్‌రెడ్డి 120మంది పదో తరగతి విద్యార్థులకు అట్టా పెన్ను, స్కేల్, తదితర పరీక్షా సామాగ్రిని పేరెంట్స్ కమిటీ సభ్యులు అనుముల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దాత కిరణ్‌కుమార్‌రెడ్డికి అనమాల ప్రభాకర్‌రెడ్డి, హెచ్ఎం కే.డేవిడ్ ధన్యవాదాలు తెలిపారు. కష్టపడి చదివి విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు తెచ్చుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు మాముదూరు రాధయ్య, మురళీధర్‌రెడ్డి, వి.బాలరామయ్య, వై.కోటేశ్వరరావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైవేపై కారు బోల్తా



**మనుబోలు, మార్చి 12, ప్రభాతవార్త** : చెన్నై-కలకత్తా 16వ నెంబరు జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వెంకట సుబ్బయ్య అనే వ్యక్తి గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాజమండ్రి దగ్గర రావులపాలెంకు చెందిన అజయ్‌కృష్ణారెడ్డి అనే వ్యక్తి తన సొంత కారులో డ్రైవర్‌ను తీసుకొని చెన్నైకు బయలు దేరాడు. ఇక్కడ బైపాస్ రోడ్డులో వైఎస్సార్ బొమ్మ దగ్గర ముందు వెళ్తున్న లారీని ఓవర్ టెక్ చేసే సమయంలో మధ్యలో డివైడర్‌పైకి కారు దూసుకెళ్లింది. ఈ కారు స్పీడుకు డివైడర్ మధ్యలో ఉన్న సిగ్నల్ బిగించిన స్తంభం విరిగి నెల్లూరు వైపు మార్గంలో 50 అడుగుల దూరంలో పడింది. అదే సమయంలో కారు కూడా గాలిలో మూడు పల్టీలు కొడుతూ నెల్లూరు వైపు మార్గంలో బోల్తా పడింది. ఈ కారు బోల్తా పడిన తీవ్రతకు ఈ ప్రాంతంలో జనాలు హడలి పోయారు. ఈ కారు యాక్సిడెంట్‌ను కొందరు ప్రత్యక్షంగా చూశారు. డ్రైవర్, కారు యజమాని ఇద్దరు బెల్టు పెట్టుకోవడంతో ఎలాంటి గాయాలు తగలకుండా బయటపడ్డారు. విజయవాడ బెంజి సర్కిల్ వద్ద వీరి కారు ఎక్కిన వెంకటసుబ్బయ్యకు గాయాలు తగలాయని పోలీసులు తెలిపారు. వెంటనే కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. కారు బోల్తా పడిన ప్రమాదం సీసీ టీవీ ఫుటేజిలో పోలీసులు సేకరించారు. ఎస్సై అజయ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జగనన్న మరోకసారి ఆశీర్వదించండి



**చేజర్ల మార్చి 12 ప్రభాతవార్త** : రాష్ట్రంలో జగనన్న ముఖ్యమంత్రిగా సంక్షేమం,అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని రానున్న ఎన్నికలలో మరలా ప్రజలు జగనన్నని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కున్నారు.ఈ సందర్భంగా మంగళవారం చేజర్ల మండ లంలోని మైపాడు వారి కండ్రిక వావిలేరు గ్రామాల లో విజయభవ యాత్రను ఆయన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు జగనన్న 5 సంవత్సరాల పాటు సంక్షేమం అభివృద్ధిని అందరికి అందించారని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ఆయనను ఆశీర్వదించాలని కోరారు. ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం 18 వందల కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్రంలో 175కి 175 స్థానాలు విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం వావిలేరులో నూతనంగా నేర్మించినటువంటి సచివాలయం రైతు భరోసా కేంద్రం,ఆరోగ్య ఉపకేంద్ర భవనాలు ప్రారంభించారు.మైపాడు వారి కండ్రిక గ్రామంలో నూతనంగా నేర్మించిన సిమెంట్‌రోడ్డును ప్రారంభించారు.ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు జడ్‌పిటిసి సభ్యులు పీర్ల పార్థసారది,ఎంపిపి తూమాటి విజయ్‌బాస్కర్‌రెడ్డి, గ్రామ నాయకులు కరణం వెంకటేశ్వర్లురెడ్డి, మాలపాటి పెంచలరెడ్డి,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి వ్యాఖ్యలకు నిరసన



**బిట్రగుంట, మార్చి 12 ప్రభాతవార్త** : బిజెపి మాజీ కేంద్ర మంత్రి అనంతరామ్ గౌడ్ కేంద్రంలో ఎన్‌డిఎ కూటమికి 400 సీట్లు వస్తే అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చివేస్తామని వ్యాఖ్యానించడాన్ని దళిత సంఘర్షణ సమితి తీవ్రంగా ఖండించింది. మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ ఈ నెల 10వ తేదిన బెంగుళూరు బహిరంగ సభలో కేంద్ర మాజీ విమాన శాఖామంత్రి అనంతరామ్ గౌడ్ అంబేద్కర్ రాజ్యాంగం సక్రమంగా లేదని ప్రజలు మద్దతు ఇచ్చి తమ కూటమికి 400 సీట్లు వస్తే దేశంలో హిందూ మతానికి అనుకూలంగా రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రకటించడం దారుణమన్నారు. కులమతాలను రెచ్చగొట్టి అల్లకల్లోలం సృష్టిస్తున్న అనంతరామ్ గౌడ్‌ను ఎంపి పదవి నుండి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, సాదు ప్రసాద్, జెడ్డా వాసు, ఆత్మకూరు తేజ, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి అడుగడుగునా ఓ ప్రభంజనం, ప్రతిపక్షంలో ప్రజల పక్షాన నిలబడ్డాం !



**కావలి, మార్చి 12 ప్రభాతవార్త** : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా ఓ ప్రభంజనం సృష్టించిందని, ప్రతిపక్షంలో ప్రజలకు అండగా నిలబడ్డామని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి వైసిపి కార్యాలయంలో వైసిపి 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారం చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకు ప్రజల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పార్టీ ముందుకు సాగుతుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో జగనన్నకు అండగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. మత్స్యకారుల దశాబ్దాల కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ ఎన్నికలు సంస్కారానికి, అహంకారానికి మధ్య యుద్ధం జరుగుతుందన్నారు. సంస్కారం కావాలంటే వైసిపికి పట్టంకట్టాలన్నారు. ఈ ఎన్నికలలో ఎంపి అభ్యర్ధి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్ధిగా తనను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, నగళ్ల శ్రీనివాస కిరణ్, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కనమర్లపూడి వెంకట నారాయణ, దేగా రామయ్య యాదవ్,కుందుర్తి శ్రీనివాసులు, మాజీ ఎంపిపి పర్రి మహేశ్వరి, నల్లూరు వెంకట రమేష్, ద్రోణాదుల వెంకట్రావు, అన్నపూర్ణ శ్రీను, మండలి కృష్ణారావు, చెన్ను ప్రసాద్‌రెడ్డి, షాహుల్ హమీద్, నాగేశ్వరమ్మ, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, మాల్యాద్రి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరులో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అల్లూరు, మార్చి 12 ప్రభాతవార్త** : అల్లూరు వైసిపి పార్టీ కార్యాలయంలో మంగళవారం వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావ దినోత్సవాన్ని వైసిపి జిల్లా కమిటీ సభ్యులు నీలం సాయికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయికుమార్ వైసిసి శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని 14వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందన్నారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలోని నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించుకోవడం సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు బత్తుల మోహన్‌రెడ్డి, కరేటి దైవాదీనం, ఉస్మాన్ షరీఫ్, మల్లికార్జున, చెంతాటి కరుణాకర్, ఎస్.కె.జంషీర్, మేదా శ్రీనివాసులరెడ్డి, కనుపూరు నాగేశ్వరరావు, బిట్రగుంట రమేష్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా ఉస్తాద్‌బాబా జెండా ఉత్సవం



**అనుమసముద్రంపేట, మార్చి12,ప్రభాతవార్త** : మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో వెలసియున్న హాజరత్ మీర్జామొహమ్మద్ హుసేన్‌బేగ్ ఉరఫ్ ఉస్తాద్‌బాబా స్వామివారి జెండా ఉత్సవాన్ని మంగళవారం రంజాన్ మాసపు నెలవంకను చూసి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.జెండాను ఉస్తాద్‌బాబా దర్గా వద్ద గల జె ండాకట్టపై ప్రతిష్టించి ప్రత్యేక సలాములు పాడి ప్రార్థనలు చేసి భక్తులకు గంధప్రసాదాలను పంచిపెట్టారు. ఈకార్యక్రమాన్ని దర్గా మేనేజ్‌మెంట్ మహ్మద్ రహమత్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23న నాతియా ముషాయిరా ఉర్దూ కవిసమ్మేళనం, 24న గంధమహోత్సవం, 25న ఉరుసు, 26న తహలీల్ ఫతేహాలు అంగరంగా వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ గంధమహోత్సవ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. గంధమహోత్సవం సందర్భంగా రెండు రోజులపాటు గొప్ప ఖవ్వాలి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆషీఖానే ఉస్తాద్‌బాబా అప్జల్, రహీం, రవూఫ్, భక్తులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగి పై అధికారపార్టీ నాయకుడు దూషణ...

**వరికుంటపాడు, మార్చి 12,ప్రభాతవార్త** : అధికార పార్టీ నేతలు ఆడిందే ఆటగా,పాడిందే పాటగా వత్తాసు పలికితేనే ఏ ఉద్యోగి కి అయిన సమస్యలు రాకుండా,ఏలాంటి వివాదాలు లేకుండా పాలన సాగుతుందని,అలా కాకుండా అది తప్పు,ఆ పని జరుగదు అంటే ఆ నాయకుల పోకడలు అప్పటికప్పుడే చిత్ర చిత్రాలుగా మారిపోతాయి.ఇలాంటి ఘటనే వరికుంటపాడు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ సచివాలయం సోమవారం సాయంత్రం చోటుచేసుకోగా,మంగళవారం ఆ సచివాలయ ఉద్యోగులు ఏకం అయ్యి సచివాలయ ఉద్యోగి పట్ల అసభ్య పదజాలంతో దూసించిన నాయకుడు తీరుపై ఎండగడుతూ మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ప్రభుదాస్ ఆధ్వర్యంలో భోజన విరామసమయంలో ఆందోళన చేస్తూ తమ ఉద్యోగానికి భద్రత కల్పించాలంటూ డిమాండ్ చేశారు.వివరాల్లోకి పోతే మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా యాదాల ఆదినారాయణ విధులు నిర్వహిస్తుండగా,సోమవారం సాయంత్రం జగనన్న లే అవుట్లకు సంబందించి రిజిస్ట్రేషన్ క్రియను చేస్తున్నారనీ,అయితే అదే గ్రామానికి వైకాపా నాయకుడు సుధాకర్ ఆన్‌లైన్‌లో లేని పట్టాకు రిజిస్ట్రేషన్ చేయాలనీ ఆ ఉద్యోగిపై ఒత్తిడి తేగా అది ఆన్‌లైన్ లేదని చెప్పడంతో కోపాద్రికుడైన సుధాకర్ మండల నేతల సమక్షంలోనే ఆ ఉద్యోగి పై మీరంతా జంతువులకు పుట్టారా అంటూ అసభ్యకర పదజాలంతో దుర్భాషలాడుతూ నానా గోల చేశారనీ ఇది ఎంత వరకు సమంజసమని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ప్రభుదాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఉన్న తక్కువ కాల వ్యవధిలోనే ప్రభుత్వం చెప్పిన ప్రతి పనిని వేగంగా పూర్తి చేస్తున్నామనీ ,సెలవుల్లో సైతం కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహిస్తున్నామనీ,తామంతా నిబద్దతతో పని చేస్తుంటే ఇలా దాడులు,బెదిరింపులకు పాల్పడడం,అసభ్య పదజాలంతో దూర్భషలాడడం తగదని ,ఉద్యోగులు పని చేయలేక ఇబ్బందులు పడుతున్నామనీ ఇలాంటివి జరుగకుండా చూడాలనీ ఉన్నతాధికారులకు సైతం తాము తెలియజేస్తున్నట్లు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ప్రభుదాస్ తెలిపారు.ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శులు బద్దిపూడి హరి,వెంకటకృష్ణయ్య,విఆర్‌ఓ చెన్నకేశవులు,మండల అసోసియేట్ అధ్యక్షులు మహేష్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రమజీవులు,రైతులు,యువత ల పార్టీ వైకాపా



**వరికుంటపాడు, మార్చి 12,ప్రభాతవార్త** : రాష్ట్రంలో ఉన్న శ్రమజీవులు,రైతులు,యువత ల అభున్నతే ధ్యేయంగా ఏర్పడిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అవిర్భవించిందని మండల పార్టీ అధ్యక్షుడు మందలపు తిరుపతి నాయుడు అన్నారు.మంగళవారం స్థానిక బస్‌స్టాండ్ సెంటర్ వైకాపా 14 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేకు ను కట్ చేసి అందరికి పంచి పెడుతు సంతోషాన్ని వ్యక్తం చేశారు.నినాదాలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా మండలపార్టీ కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు మాట్లాడుతూ పేదల బతుకుల్లో వెలుగులు నింపేందుకే జగనన్న వైకాపా ను ఏర్పాటు చేశారని అన్నారు.ఆనాడు వైఎస్సార్ కలలను సాకారం చేసేందుకు యువజన,శ్రామిక,రైతుల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సాఆర్ పేరిట పార్టీ స్థాపించడం జరిగిందని,ఆ కలలను నిజం చేస్తూ నేడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన పరిపాలన సాగిస్తున్నారనీ కొనియాడారు.బడుగు బలహీన వర్గాలకు పార్టీ లో సముచిత స్థానం కల్పించడమే కాకుండా,సంక్షేమ పథకాలను కూడా కుల మతాలకు అతీతంగా అందజేసిన నేత జగనన్న అని కొనియాడారు.ఈ కార్యక్రమములో వైఎస్ ఎంపిపి చెంచల మధు,తూర్పు చెన్నంపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు పోలుబోయిన మల్లికార్జున,మండల నేతలు రాయవరపు మధుసూధన్‌రావు,దారపునేని చెన్నరాయుడు,మేడసాని చెన్నకేశవులు,యర్రగూటి చిన్న మాలకొండారెడ్డి ,తిప్పిరిబోయిన నారాయణ ,తాతపూడి మోహన్,నేలటూరి నాగరాజు,జాజం వెంకటేశ్వర్లు,వెంకటేశ్వర్లు ,మేకల పోలయ్య,భాస్కర్ రెడ్డి,కంచుగుంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరులో ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం



**వింజమూరు,మార్చి12,ప్రభాతవార్త** : వింజమూరులోని బంగ్లా సెంటర్ వద్ద వైఎస్ఆర్‌సిపి 14వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉదయగిరి వైఎస్ఆర్‌సిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ జనసందోహం మధ్య కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి పార్టీ ఆవిర్భావం నుండి మేకపాటి కుటుంబం వైఎస్ఆర్ కుటుంబంతోనే ఉందన్న విషయాన్ని గుర్తుచేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికోసం కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేశారు. నేడు జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలతోపాటు సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వకార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ జగనో మ్రహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే నేడు ప్రతి ఇంటికిఅందుతున్న సంక్షేమ ఫలాలు మరింత మెరుగ్గా అందుతాయన్నారు.నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పనిచేసి ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపి జెండాను ఎగురవేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం ఉదయగిరి టిడిపి అభ్యర్థిగా బరిలో ఉన్న వ్యక్తి ఎన్నికల అనంతరం టిడిపి ఓటమితో ఎక్కడి నుండి వచ్చాడో అక్కడికే వెళ్ళిపోతాడన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో సేవా కార్యక్రమాల పేరుతో హడావిడి చేసి ఎన్నికల అనంతరం కనిపించకుండా పోతారన్నారు. అటువంటి వారిని నమ్మి ఓటు వేయరాదన్నారు. కావున జాగ్రత్తగా వ్యవహరించి ప్రజలకు అందుబాటులో ఉండే నేతలను గెలిపించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సెంట్రల్‌బ్యాంక్ డైరెక్టర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, మండల మాజీ కన్వీనర్ , ఎంపిటిసి సభ్యులు పల్లా ల కొండారెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన , జెసిఎస్ కన్వీనర్ పల్లాల ప్రసాద్‌రెడ్డి, యువనాయకులు గణపం రమేష్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, కలిగిరి మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, సీనియర్ నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి, ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య, నాయకులు నీలం సంజీవరెడ్డి, కొంకల వెంకటేశ్వర్లురెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆనంగి రాజేష్, భోజనపు గోపి, ఆనంగి శీనయ్య, చీమల హాజరత్‌రెడ్డి, షేక్ కాలేషా, కాటం రమణారెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, బండి కృష్ణారెడ్డి, కొండపల్లి రమేష్, మండాది గోవిందరెడ్డి, పోలుబోయిన వెంకటేశ్వర్లు, పల్లా మధు, పల్లా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**వింజమూరు,మార్చి12,ప్రభాతవార్త** : రాష్ట్రంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పనిచేయాలని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి దిశ నిర్దేశం చేశారు. మంగళవారం ఎస్‌వి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన బూత్‌కన్వీనర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చేపట్టాల్సిన ప్రచార అంశాలను వివరించారు. మొదటివారం ప్రజల్లోకి ఏ అంశాలను తీసుకెళ్ళాలి, 2వ వారం ప్రణాళిక 3వ వారం చెప్పాల్సిన విషయాలను ఇలా 5వారాల విషయాలను బూత్‌కన్వీనర్లకు తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు వైసిపి గెలుపే అన్న నినాదంతో ముందుకు వెళ్ళాలన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి యువనాయకులు మేకపాటి అభినవరెడ్డి, జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సెంట్రల్‌బ్యాంక్ డైరెక్టర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్, ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, జెసిఎస్‌కన్వీనర్ పల్లాల ప్రసాద్‌రెడ్డి, యువనాయకులు గణపం రమేష్‌రెడ్డి, దుత్తలూరు వైసిపి కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, లెక్కల మాలకొండారెడ్డి, జలదంకి కన్వీనర్ మాలకొండారెడ్డి, కనిగిరి మండల కన్వీనర్ కాటం రవీంద్రరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య , సీనియర్ నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి, నాయకులు నీలం సంజీవరెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, ఆనంగి శ్రీనివాసులు, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, భోజనపు గోపి , ఆనంగి రాజేష్, తాటిచెట్ల కాలేషా , చీమల హాజరత్‌రెడ్డి, కాటం రమణారెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, కొండపల్లి రమేష్, బండి కృష్ణారెడ్డి, మండాది గోవిందరెడ్డి, పోలుబోయిన వెంకటేశ్వర్లు, పల్లా మధు తదితరులు పాల్గొన్నారు.

## రాపూరులో కరంట్ కష్టాలకు చెక్..నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



**రాపూరు,మార్చి12ప్రభాతవార్త** : మండల కేంద్రమైన రాపూరులోని విద్యుత్ వినియోగదారులకు ఇకపై కరంట్ లోడ్ కష్టాలకు చెక్ పెడుతూ సబ్‌స్టేషన్ ఎఇ కార్తీక్ చర్యలు చేపట్టారు. ఇందులో బాగంగా రాపూరులోని కాపవీదిలో తరచు ఆధిక లోడ్‌తో కాలిపోతున్న 100 కెవి ట్రాన్సాఫార్మర్ స్థానంలో 160 కెవి నూతన ట్రాన్స్‌పార్మర్ స్థానంలో మంగళవారం ఏర్పాటుచేశారు. దీంతో ఇక అధిక లోడుతో ట్రాన్స్‌ఫార్మర్ పీజులు పోవడం, ట్రాన్స్‌పార్మర్ కలిపోవడం వంటివి జరిగే అవకాశాలు వుండవని తెలిపారు. ఈ ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటుకు రాపూరు ఉపసర్పంచ్ బత్తిన పట్టాభి రామి రెడ్డి సహకారం అందించినట్లు వారు తెలిపారు.

## రాపూరులో ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్స వేడుకలు

**రాపూరు,మార్చి12ప్రభాతవార్త** : మండల కేంద్రమైన రాపూరులో మంగళవారం వైఎస్ఆర్‌సిపి 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాపూరులోని గ్రంధాలయం వద్ద వున్న స్వర్గియ ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతర యంపీడీఓ కార్యలయం ఆవరణలో14వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కేక్‌ను కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగావైసిపి సీనియర్ నాయకుడు పాపకన్ను మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్టంలో ప్రజలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలుఆందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికలలో తిరిగి ఆయనను ముఖ్యమంత్రినిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెసియస్ కన్వినర్ దందోలు నారాయణ రెడ్డి, వైస్ యంపీపీ పోలంరెడ్డిపెంచల రెడ్డి, నాయకులు మాదమాల పిచ్చి రెడ్డి,ఏటూరు విజయశేఖర్ రెడ్డి,ఏటూరు మురళీమోహన్ రెడ్డి, గుండురా ఘవయ్య, వంకివోలు కోటేశ్వర రెడ్డి,తిరుపతి జిల్లా మైనారిటీ కార్యదర్శి డాక్టర్ ఖాధర్ భాషా, గౌస్‌ఫీర్, అబ్దుల్ ఘని, డివి రమణయ్య, దమ్మాయి రమణయ్య,పి.వెంకటసుబ్బయ్య, పుట్టంరెడ్డి క్రిష్ణా రెడ్డి, మస్తాన్, కోప్పల లిలా మోహన్ రెడ్డి, దుగ్గిరెడ్డి నారాసింహా రెడ్డి, వంకివోలు ఉమామహేశ్వర రెడ్డి, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు వున్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**రాపూరు,మార్చి12ప్రభాతవార్త** : పోష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తల్లి,బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా వుంటారని రాపూరుఐసిడిఎస్ సిడిపిఓ సునంద తెలిపారు. మంగళవారం రాపూరు మండలంలోని నవాబు పేట, మిట్టపల్లి,ఇందిరాకాలనీలలోని అంగన్‌వాడీ కేంద్రాలలో పోషన ఫక్వాఢా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ఇసిసిఇ డె మిల్లేట్స్ ప్రాముఖ్యతను వివరించి, న్యూట్రీ గార్డెన్స్,కిచేన్ గార్డెన్స్‌పై చిన్నారుల తల్లులకు,గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు,సహాయకులు పాల్గోన్నారు.

## టీడీపీలో చేరిన వీరపరెడ్డి నారసింహారెడ్డి



**నెల్లూరు మార్చి 12, ప్రభాతవార్త-వైద్యం** : రూరల్ నియోజకవర్గ పరిధిలోని 34వ డివిజనుకి చెందిన వీరపరెడ్డి నారసింహారెడ్డి, నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో మంగళవారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ అన్నిరకాలుగా నష్టపోయిన ఏపీలో అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే చంద్రబాబు నాయుడు సీఎం కావాలన్నాడు. నాయకుల, కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగా నేను పనిచేస్తానని శ్రీధర్‌రెడ్డి అన్నాడు. పార్టీలో చేరే వారందరికీ తగు ప్రాధాన్యతను కల్పిస్తానన్నాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, దొడ్డపనేని రాజానాయుడు, జిల్లా అధికార ప్రతినిది పఠాన్ సాబిర్‌ఖాన్, మన్నెం పెంచలనాయుడు, చిన్నమస్తాన్, గూటూరు శ్రీధర్‌నాయుడు, దేవరకొండ ప్రసాద్, వల్లూరు మురళి, ఇంతియాజ్, ఉమామహేశ్వరరావు, మహేంద్రబాబు, బద్రి, గుత్తం శ్రీను, హనీఫ్, సుభాని, మనోహర్, వెంకటేశ్వర్లు, పరశురామ్, తిరుమల, రమణయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మాదాసు



**కలువాయి మార్చి 12 ప్రభాతవార్త :** వైఎస్ఆర్‌సిపి రాష్ట్రనాయకులు మాదాసు గంగాధరం,మండల జెసిఎస్ కన్వీనర్ మాదాసు యజ్ఞపవన్‌లు మంగళ వారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా జరుగుతున్న పలు అభివృద్ధి పను లు, మండల పరిధిలో నిర్మాణంలో ఉండి పూర్తిగా వస్తున్న పనులు గురించి వివరించారు.వీరితోపాటు రా ష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో అట్ల హరిబాబుయాదవ్ మృతి

**పొదలకూరు మార్చి 12 ప్రభాతవార్త :** పొదలకూరు పట్టణానికి చెందిన అట్లహరిబాబుయాదవ్ సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబసభ్యులు స్నేహితులు ఇచ్చిన సమాచారం మేరకు అట్లహరిబాబుయాదవ్ ఉద్యోగరిత్యా రాపూరు డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్నాడు ఆయన స్వగ్రామం పొదలకూరు కాగా సోమవారం సాయింత్రం సొంత పనుల నిమిత్తం నెల్లూరు నగరానికిక చేరుకొని పనులు ముగించుకొని అర్ధరాత్రి సమయంలో తిరుగు ప్రయాణం అవుతుండగా తెలుగుగంగా కాలనీ సమీపంలో స్పీడు బ్రేకర్‌ని తప్పించబోయి ప్రమాదానికి గురైనట్లుగా స్నేహితులు తెలిపారు. అట్ల హరిబాబు యాదవ్ గతంలో పొదలకూరు పట్టణంలో ఉపసర్పంచ్‌గా పనిచేశారు. ఆయన మృతితో పొదలకూరు యాదవవీధి శోక సముద్రంలో మునిగి పోయింది.స్దానికులతో రాజకీయనాయకులతో సత్స ంబందాలు ఉన్నాయి.ఆయన మృతి వార్త విన్న వెంటనే పలువురు విస్మయానికి గురైయ్యారు. నిత్యం తమతో కలిసి ఉండే మిత్రుడుని కోలుపోవడం ఎంతో బాధగా వుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులు శోక సముద్రంలో మునిగి పోయారు.

## రైల్వే స్టేషన్‌లో ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి కార్యక్రమం ప్రారంభం



**బిట్రగుంట, మార్చి 12 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో భారత ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పించిన వన్ స్టేషన్ వన్ ప్రాడక్ట్ కార్యక్రమాన్ని నెల్లూరు రైల్వే ఎడిఎన్ కె.డి.రాజేంద్రప్రసాద్ మంగళ వారం ప్రారంభించారు. ప్రతి రైల్వే స్టేషన్ పరిధిలో ఆ గ్రామంలో తయారు చేసే చేతివృత్తుల వస్తువులను విక్రయిం చుకునే ందుకు అనువుగా ఒక షాపింగ్ మాల్‌ని ఏర్పాటు చేయడం దీని ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా ఎడిఎన్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. అందుకోసం నామమాత్రపు రుసుముతో విక్రయాలు చేసుకునేందుకు రైల్వే శాఖ అనుమతి ఇస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రారంభ సందర్భంగా కావలి నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ సి.వి.సి.సత్యంతో పాటు మండల బిజెపి అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసయాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు నూకసాని రాజ్యలక్ష్మి, పలువురు రైల్వే శాఖ అధికారులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోగోలులో టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి సోదరుడు ఇంటింటి ప్రచారం



**బిట్రగుంట, మార్చి 12 ప్రభాతవార్త :** బోగోలు మేజర్ పంచాయతీలోని బేతనీయపేటలో మంగళవారం కావలి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి సోదరుడు దగుమాటి వేణుగోపాల్‌రెడ్డి టిడిపి అభ్యర్థుల విజయం కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి టిసి సభ్యులు చిలకపాటి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు గణిపినేని నాగరాజు, ఆవుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ అంబేద్కర్ కర్పూరి ఠాగూర్



**నెల్లూరు,మార్చి12 ప్రభాతవార్త-విద్య :** సీఎంగా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన యోధుడు కర్పూరి ఠాగూర్ అని ఆయనను బీహార్ అంబేద్కర్ గా ప్రజలు ప్రశంసించే వారని పలువురు వక్తలు పేర్కొన్నారు. కర్పూరి ఠాగూర్‌కుభారతరత్న అవార్డు వచ్చిన సందర్భంగా కర్పూర్ ఠాగూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని టౌన్ హాల్లో మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో రిటైర్డ్ డీఎస్పీ తోట ప్రభాకర్, తాటికొండ నరసింహారావు, నాయిబ్రాహ్మణ జేఏసీ ప్రెసిడెంట్ వెనుకబడిన తరగతుల చైర్మన్ వినుకొండ సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ మసీలా మణి, కుమ్మరి, శాలి వాహన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిశేషయ్య పాల్గొని మాట్లాడారు. ఈ అభినందన సభకు సీనియర్ జర్నలిస్టు శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షులుగా వ్యవహరించారు. జన నాయక్ కర్పూరి ఠాగూర్ క్విట్ ఇండియా ప్రధాన పాత్ర పోషించారని, 26నెలలు జైలు జీవితం గడిపారని కర్పూరి ఠాగూర్ సేవలకు వంద సంవత్సరాల తరువాత భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వడం దేశ ప్రజలందరూ గర్వించదగ్గ విషయం అన్నారు. నేటి తరం నాయకులు ఠాగూర్‌ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ డోలు విద్యాంసులు వినుకొండ సుబ్రహ్మణ్యం, డాక్టర్ మాశిలమణి, కాకాణి మాల్యాద్రి, జొన్నవాడ శివలను ఘనంగా సన్మానం చేశారు. ఈ సభలో కర్పూరి ఠాగూర్ ఫౌండేషన్ నేతలు వి.రామచంద్ర మూర్తి, కందుకూరు కుమార్, వి.నారాయణరావు, ముద్దపాటి మాధవి, కందుకూరు పూర్ణ, వేలూరు రంగారావు, అడ్వకేట్ వినుకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను విజయవంతం చేయండి



**నెల్లూరు టౌన్, మార్చి 12, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని బీసీ, స్టడీ సర్కిల్ నందు బుధవారం జిల్లా స్థాయి కవయిత్రి మొల్లమాంబ జయంతి ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వై.వెంకటయ్య తెలిపారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రమైన నెల్లూరులోని తన కార్యాలయంలో మాట్లాడుతూ తొలి తెలుగు మహిళ కవయిత్రి మొల్ల అని, ఈ జయంతి వేడుకలకు వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ మహమ్మద్ ఆజాద్ ముఖ్య అతిధిగా హాజరవుతారని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు. మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాల్లో నల్లమాంబ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన సహాయ బీసీ సంక్షేమ అధికారులకు, వసతి గృహ సంక్షేమ అధికారులకు సూచనలు ఇచ్చారు.

## ఒక్కరి నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు

**నెల్లూరు మార్చి 12, ప్రభాతవార్త-వైద్యం :** ఒక్కరి నేత్రదానంతో ఇద్దరి అంధులకు కంటి చూపును ప్రసాదించవచ్చని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఐ డొనేషన్ కౌన్సిలర్ బాలాజీసింగ్ అన్నాడు. నగరంలోని పొదలకూరు రోడ్డు, హౌసింగు బోర్డు కాలనీలో నివసిస్తున్న మలిశెట్టి విశ్వనాధరావు (75) గుండెపోటుతో ఆయన నివాసంలో సోమవారం రాత్రి మృతి చెందారు. మృతుని కుటుంబసభ్యులు అంగీకారంతో విశ్వనాధరావు నేత్రాలను బాలాజీసింగ్‌తోపాటు ఎల్వీ ప్రసాద్ ఐ ఆసుపత్రి టెక్నీషియన్ లాలేష్‌లు సేకరించారు. అనంతరం నేత్రదానానికి అంగీకరించిన మృతుని కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపి, నేత్రదాన సర్టిఫికేట్‌ని అందచేశారు. ఈ సందర్భంగా బాలాజీసింగ్ మాట్లాడుతూ ఎవరైనా మరణాంతరం నేత్రదానం చేసేందుకు 93471 11033, 99481 64781 అనే నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు, మార్చి 12 ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే ఆశా కార్యకర్తలు తమకు కేటాయించిన విధులు , బాధ్యతలను సక్రమంగా నిర్వహించాని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్, డాక్టర్ ఇర్ఫాన్‌లు తెలిపారు. స్థానిక ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం చేపడుతున్న నేషనల్ లెప్రసీ ఎరాడికేషన్ ప్రోగ్రామ్ సర్వేనుచ మరింత పారదర్శకంగా నిర్వహించేలా ఆశా కార్యకర్తలు తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజలకు సీజనల్ వ్యాధులపై ప్రత్యేక అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## వేసవి ప్రచారాన్ని ప్రారంభించిన టాటా గ్లూకో ప్లస్

**నెల్లూరు,మార్చి12 ప్రభాతవార్త-విద్య :** ఫుట్‌బాల్ ప్రేమికులకు మరింత ఉత్సాహాన్ని నింపేందుకు టాటా గ్లూకోప్లస్ ఓ సరికొత్త ప్రచారాన్ని ప్రారంభించటం జరిగిందని నౌరిష్‌కో బేవరేజస్ లిమిటెడ్ విక్రమ్ గ్రోవర్ పేర్కొన్నారు.మంగళవారం నగరంలోని స్థానిక పిఎంఆర్ పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అర్జెంటీనా జావో టీమ్ అర్జెంటేనా మ్యాచ్‌దేఖో వేసవి ప్రయారం అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్‌తో టాటా గ్లూకో బాగస్వామ్యా న్ని బలోపేతం చేస్తూ మరపురాని అనుభవాలను అదించాలనే నిబద్ధతతో ఉన్నాయన్నారు. ఎఫ్ఏఎఫ్ కమర్షియల్ అండ్ మార్కెటింగ్‌డైరెక్టర్ లియాండ్రో పీటర్‌సన్‌మాట్లాడుతు టాటా గ్లూకో ప్లస్ ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా భారతీయుల హృదయాల్లో మరింత ఎక్కువగా ప్రవేశించాలనుకుంటున్నామన్నారు. తమ నూతద ఉత్పాదన ఆరంజి బర్స్ట్, లెమనీజింగ్ లిచీ జాప్ మూడు రుచులో లబిస్తుందని,వీటి ధర కేవలం రూ.10గా నిర్ణయించటం జరిగిందన్నారు. తమ డింక్ర్ ద్వారా విజేతలను ఎంపిక చేసి విజేతలైన వారికి అర్జెంటీనాలో ఫుట్‌బాల్ గేమ్‌ను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించటం జరుగుతుందన్నారు. అందరూ తమను ఆదరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డే



**కోవూరు, మార్చి 12 ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టి 13 సంవత్సరాలు పూర్తయి 14వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈ 13 ఏళ్లు ఎన్నో సవాళ్లు ఎదుర్కొని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజారంజక పాలన కొనసాగిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు సాగుతున్నారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ సచివాలయ ప్రాంగణంలో మంగళవారం వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ కేక్ చేసి ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు కూడా నెరవుర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జగన్‌మోహన్‌రెడ్డిపై ఆంక్షలు విధించడం, ఓదార్పు యాత్ర చేయకూడదని చెప్పడంతో చివరికి కాంగ్రెస్ పార్టీలో నుంచి బయటకు వచ్చి పార్టీ స్థాపించి పాదయాత్ర చేసి ఒక చరిత్ర సృష్టించారన్నారు. పార్టీ ఏర్పాటైన తర్వాత వచ్చిన ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై పోటీ చేసిన మూడవ వ్యక్తి తానే అని, ఇందుకు తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నిత్యం ప్రజల్లో ఉంటూ ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలన్నీ ఏకమైనా ముఖ్యమంత్రి జగన్ ఒక్కడే సింగిల్‌గా. సింహంలా వస్తారన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటారని, ఈ విషయాన్ని ఇప్పటికే ప్రజలు తీర్మానించారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంతకుమార్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు కళ్యాణి, విజయసేనారెడ్డి, నేతలు చిరంజీవి, అంజన్‌రావు, వైసీపీ విభజన విభాగం జిల్లా కార్యదర్శి సాయియశ్వంత్‌రెడ్డి, జగదీష్, శేఖర్‌స్వామి, నాగార్జున, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, నందగోపాల్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, వివిధ శాఖల ఏఈలు పరమేశ్వరలింగం, జగదీష్, మాధవయ్య, రమేష్‌బాబు, తదితరులు ఉన్నారు.

## ఓటర్లలో మరింత అవగాహన పెంచేందుకే



**కోవూరు, మార్చి 12 ప్రభాతవార్త :** సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టరోల్ , పాటిస్పేషన్ (స్వీప్) ప్రోగ్రా మ్ కింద వివిధ రకాల కార్యకలాపాలు చేయడమే ముఖ్య ఉద్దేశమని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ అన్నారు. స్థానిక కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం స్వీప్‌కు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటి ద్వారా నైతిక ఓటింగ్ గురించి ఓటర్లకు అవగాహన కల్పించడం, అందుబాటులో ఉన్న ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ సౌకర్యాల గురించి తెలియజేయడం, ఓటు వేయడం ఎలా అనే అంశాలపై ఈ స్వీప్ బృందం అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటారన్నారు. ఎన్నికల సమయాల్లో అవినీతి పద్ధతులను నిరోధించడానికి ఎనికల యంత్రాంగానికి ఏ విధంగా సమాధానం ఇవ్వాలా అనే విషయాలపై కూడా ఈ బృందం ఓటర్లకు అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వో , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు, తహసీల్దార్ విజయశ్రీ, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు మధుసూదన్‌రావు, రవికుమార్, స్వీప్ నోడల్ అధికారి పీవీ రత్నం, అసిస్టెంట్ స్వీప్ అధికారి రవిశంకర్‌రెడ్డి, ఉన్నారు.

## చిరుధాన్యాలు వాడడం ఎంతో ఉపయోగకరం



**కోవూరు, మార్చి 12 ప్రభాతవార్త :** గర్భవతులు, బాలింతలు తీసుకునే ఆహారంలో పౌష్టికాహార పాళ్లు ఎక్కువగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ ఏసీడీపీవో అరుణ తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషకాహార పక్షోత్సవాల సందర్భంగా గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు బయట దొరికే జంక్ ఫుడ్స్ కాకుండా ఇంట్లో తయారు చేసే ఆహార పదార్థాలను వారికి అందించాలన్నారు. ముఖ్యంగా పౌష్టికాహారం ఆరోగ్యానికి చేసే మేలును పూర్తిగా వివరించి గర్భవతులు, బాలింతల్లో అవాహన కల్పించేందుకే ఈ పక్షోతనసవాలను నిర్వహిస్తున్నామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంతో పాటు స్థానికంగా లభించే ఆకుకూరలు, పాలు, గుడ్లు, తదితర పోషకాహారాలపై వారు అవగాహన చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే వైఎస్సార్ సంపూర్ణ పోషకాహార కిట్లలో 10 రకాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా చిరుధాన్యాల వలన గర్భవతులు, బాలింతలకు ఎంతో ఉపయోగకమని దీనిపై వారు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ప్రమీలా, అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాత, మనీషా, అపర్ణ, ఎంఎస్‌కే సుప్రియ తదితరులు ఉన్నారు.

## జలజీవన్ మిషన్ ద్వారా సురక్షిత నీరు



**కోవూరు, మార్చి 12 ప్రభాతవార్త :** ప్రజలకు సురక్షితమైన నీరు అందించాలనే ఉద్దేశంతో జలజీవన్ మిషన్ పథకం ద్వారా 79.41 లక్షల వ్యయంతో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా మంచినీరు అందించడమే ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశమని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఇనమడుగు గ్రామం పరిధిలో జలజీవన్ మిషన్ ద్వారా ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి దానిని ప్రారంభించి ప్రజలకు సురక్షితమైన నీటిని ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు ఇతర రాష్ట్రాల వారు ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలు ప్రజల ముంగిటికే చేర్చేలా సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను సృష్టించి ఒక చరిత్ర సృష్టించారన్నారు. అదేవిధంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా , ఆ స్థలాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి పేదలకు అందించారన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి మానిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి హామీని నెరవేర్చిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వం చేసే మంచిని పూర్తిగా అర్థం చేసుకుంటున్నారన్నారు. గడపగడపకు ప్రభుత్వం ద్వారా ఆ ఇంటికి ఎంతమే లబ్ది చేకూరిందో వారికి వివరించేలా ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ పథకం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి మంచి నీటి కుళాయిని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంతకుమార్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు కళ్యాణి, విజయసేనారెడ్డి, నేతలు చిరంజీవి, అంజన్‌రావు, వైసీపీ విభజన విభాగం జిల్లా కార్యదర్శి సాయియశ్వంత్‌రెడ్డి, జగదీష్, శేఖర్‌స్వామి, నాగార్జున, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, నందగోపాల్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, వివిధ శాఖల ఏఈలు పరమేశ్వరలింగం, జగదీష్, మాధవయ్య, రమేష్‌బాబు, తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, మార్చి 12 ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కోవూరు నియోజకవరగ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై ఆయా మండలాల తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ కోవూరులోని తహీసల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి పోలింగ్ బూత్‌లో మౌలిక సదుపాయాలు నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి ఉన్నాయా అనే విషయాలను నిశితంగా పరిశీలించారు. అదేవిధంగా ఆయా పోలింగ్ కేంద్రాల్లో గత ఎన్నికల్లో ఏమైనా రీ పోలింగ్ జరిగిందా.. 10 శాతం కంటే తక్కువ పోలింగ్ జరిగిందా అనే విషయాలను కూడా సెక్టోరియల్ అధికారుల ద్వారా సమాచారాన్ని సేకరించాలన్నారు. అదేవిధంగా ఎన్నికల కమిషన్ నియమావళిని ప్రతి సెక్టోరియల్ అధికారి పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వో , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు, తహసీల్దార్ విజయశ్రీ, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు మధుసూదన్‌రావు, రవికుమార్, తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి !



**కావలి, మార్చి 12 ప్రభాతవార్త :** 2024 సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్న సంకల్పంతో పోలీస్ కవాతును నిర్వహించడం జరిగిందని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. మంగళవారం కావలి జాతీయ రహదారిపై భారీ పోలీస్ బందోబస్తుతో పోలీస్ కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ వెంకట రమణ మాట్లాడారు. లాఅండ్‌ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. ఎన్నికలను అడ్డుకున్నా, వివాదాలు, ఘర్షణలకు తావిస్తే పోలీస్ చర్యలు తప్పవన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు అప్రమత్తంగా వున్నారన్న విషయాన్ని అందరికి తెలియజేయడమే పోలీస్ కవాతు ఉద్దేశమన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి వన్‌టౌన్ సిఐ రాజేష్, టు టౌన్ సిఐ శ్రీనివాసులు, రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు గౌడ్, ఎస్ఐలు, పోలీసులు,స్పెషల్ బ్రాంచ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలిలో ముగిసిన ఆటోక్యాడ్ వర్క్‌షాప్



**కోవూరు, మార్చి 12 ప్రభాతవార్త :** పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా కళాశాలలో ఏర్పాటు చేస్తున్న వర్క్‌షాప్‌లను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలనికళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కు మాంతెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు వారం రోజులుగా నిర్వహించిన ప్రొడక్ డిజైన్ అండ్ డ్రాఫ్టింగ్ విత్ ఆటో క్యాడ్ అండ్ క్యాటియా వర్క్‌షాప్ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వర్క్‌షాప్‌లు నిర్వహించడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ వర్క్‌షాప్‌ను మెకానికల్ విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల మెకానికల్ విభాగాధిపతి నరేష్‌బాబు, అనిల్‌కుమార్, రిసోర్స్ పర్సన్‌లుగా భువన్‌కుమార్, తదితరులు ఉన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

## కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**నెల్లూరు మార్చి 12, ప్రభాతవార్త-వైద్యం :** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ తెలిపాడు. మంగళవారం 25వ డివిజను బుజబుజనెల్లూరులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీలో భాగంగా కృష్ణ ఇంటింటికి తిరుగుతూ టీడీపీ చేసిన, నూతనంగా ప్రవేశపెట్టనున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాడు. వైసీపీపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నాడు. ప్రలోభాలు, బెదిరింపులకు భయపడే కాలం చెల్లిందన్నాడు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తేనే మన బిడ్డల జీవితాలు బాగుపడుతాయన్నాడు. ఈ కార్యక్రమంలో చిన్న ఆంజనేయులు, మోటిపల్లి బాలకృష్ణయాదవ్, షేక్ సత్తార్, షేక్ సిద్ధయ్య, షేక్ సునాని, షేక్ సుభాని, చల్ల సుకన్య, షేక్ మునీర్, దండు సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన లింగారెడ్డిపల్లి గిరిజనులు



**నెల్లూరు మార్చి 12, ప్రభాతవార్త-వైద్యం :** సర్వేపల్లి నియోజకవర్గంలోని మనుబోలు మండలం వీరంపల్లి పంచాయతీ, లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన 10గిరిజన కుటుంబాలు, నగరంలోని వేదాయపాళెంలో ఉన్న తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కార్యాలయంలో సోమిరెడ్డి సమక్షంలో వారు టీడీపీలో చేరారు. వారందరినీ చంద్రమో హన్‌రెడ్డి పేరుపేరునా పిలుస్తూ పార్టీ కండు వాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించాడు. బోనబోయిన తిరుపాలమ్మ ఆధ్వర్యంలో ఎల్లంపల్లి రవి, ఎల్లంపల్లి రమణయ్య, అంకయ్య, మంగమ్మ, వెంకటరమణమ్మ, గడ్డం మీనాక్షి, లలితమ్మ, వెంకయ్య, పెంచలయ్య, రంగయ్య కుటుంబాలు చేరాయి. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, రఘురామయ్య, రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అమీర్‌భాషా, శ్రీనివాసులురెడ్డి, మధు, నాగరాజు, రామకృష్ణా, సురేంద్ర, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడిని గునుకుల కిషోర్



**నెల్లూరు మార్చి 12, ప్రభాతవార్త-వైద్యం :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి పోటీ చేస్తున్న తరుణంలో, మంగళవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డిని, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా వైసీపీ అధికారంలోకి వచ్చిన నప్పటి నుంచి దేవాలయాలపై దాడులు, అన్నదాతలకు ధాన్యం గిట్టుబాటు దరలు ఇవ్వలేని ఈ ప్రభుత్వాన్ని, వైసీపీ సాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నుంచి ప్రజలను కాపాడేందుకు, అందరం కలిసికట్టుగా వైసీపీని తరిమికొట్టేందుకు పనిచేసి ఈ మూడు పార్టీల కూటమి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలన్నాడు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ నాయకులు పుట్టేటి సురేంద్రరెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, యర్రబోలు రాజేష్, గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు బద్దిపూడి సుధీర్, కార్యదర్శి కృష్ణవేణి, హేమచంద్రయాదవ్, శీను, వెంకీ, కేశవ, బన్నీ, ఇశాఖ్, రామాంజనేయులు, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## షిపింగ్ హార్బర్ వర్చువల్ ప్రారంభం వాయిదా

**బిట్రగుంట, మార్చి 12 ప్రభాతవార్త :** బోగోలు మండలం జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిచే మంగళవారం జరగాల్సిన వర్చువల్ ప్రారంభోత్సవం అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. షిపింగ్ హార్బర్ వర్చువల్ ప్రారంభోత్సవం వీక్షించేందుకు బోగోలు ఎంపిడివో కార్యాలయంలో గత రెండు రోజుల నుండి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అత్యవసర సమావేశం వున్నందున ఈ కార్యక్రమం వాయిదా పడ్డట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో సియంవో కార్యాలయం నుండి సమాచారం అందగానే మత్స్యకారులకు, గ్రామ కాపులకు ప్రారంభించే తేదిని తెలియజేస్తామన్నారు. కాగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ హరినారాయణ్, జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్‌లు వాయిదాపడిన సమాచారం తెలుసుకోగానే వెనుతిరిగి వెళ్లిపాయారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావులు మత్స్యకారులతో ముచ్చటించి కార్యక్రమం వాయిదా పడ్డ విషయాన్ని వారికి తెలియజేశారు.

## 19 నుండి కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



**బిట్రగుంట, మార్చి 12 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహోత్సవాలు ఈ నెల 19వ తేది నుండి 25వ తేది వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణలు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి విచ్చేసే లక్షలాది మంది భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసే కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కావలి ఆర్డీవో శీనానాయక్ నేతృత్వంలో నిమగ్నమై వున్నారు. గతేడాది బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవంలో జరిగిన అపశృతులు తలెత్తకుండా ఉత్సవాల నిర్వహణలో మరింత జాగ్రత్తలు ఈ ఏడాది తీసుకుంటున్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా భక్తులకు తాగునీరు, చలువ పందిళ్లు వంటివి ఏర్పాటు చేస్తున్నారు. వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో భక్తుల రద్దీని తట్టుకునేందుకు, వారికి భద్రత, రవాణా సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు వివరించారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు.కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా 19న గిరిప్రదక్షణ, 20న ధ్వజారోహం, రాత్రి శేష వాహనోత్సవం, 21న హనుమంతసేవ, 22 ఉదయం మోహిని ఉత్సవం, రాత్రికి గరుడ సేవ, 23న మొక్కుబడులు, తెప్పోత్సవం, అశ్వవాహన సేవ, 24న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్నుడి కళ్యాణం, రథోత్సవం, 25న పుష్పయాగం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వీటితో పాటు ప్రతి రోజు భక్తులను అలరించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో రాధాకృష్ణలు తెలిపారు.

## ప్రమోషనల్ హబ్‌గా రైల్వే స్టేషన్లు



**కావలి, మార్చి 12 ప్రభాతవార్త :** రైతులు, చిరు వ్యాపారుల కోసం వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్ ప్రమోషనల్ హబ్‌గా రైల్వే స్టేషన్లను బిజెపి తీర్చిదిద్దిందని బిజెపి నేతలు తెలిపారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్ స్టాల్స్‌ను మంగళవారం కావలి రైల్వే స్టేషన్‌లో వర్చువల్‌గా ప్రధాని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జిల్లా లీగల్ సెల్ కోకన్వీనర్, కావలి రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు పాతపాటి రమణారెడ్డిలు మాట్లాడారు. రైల్వే రవాణా ద్వారా స్థానిక ఉత్పత్తుల సరఫరాను బిజెపి ప్రోత్సహిస్తుందన్నారు. దీంతో రైల్వే స్టేషన్లు ప్రమోషనల్ హబ్‌గా మారనున్నాయన్నారు.స్టేషన్లలో వుండే ప్రయాణికులకు ప్రాంతీయ ఉత్పత్తులను చేరువ చేయనున్నారన్నారు. ఇది విజయవంతమైతే ఎంతోమంది చిన్న రైతులు, చిరు వ్యాపారులు లాభపడే అవకాశం వుందన్నారు. స్థానిక ఉపాధి, నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. దేశీయ పరిశ్రమలు బలోపేతమై ఎంతోమందికి ఉద్యోగవకాశాలు లభిస్తాయన్నారు. స్థానిక, స్వదేశీ ఉత్పత్తులకు మార్కెట్ అందించడానికి వోకల్ ఫర్ లోకల్ విజన్‌ని ప్రోత్సహించే లక్ష్యంతో పాటు మహిళా సాధికారతను పెంపొందించడం జరుగుతుందన్నారు. స్థానిక స్వయం సహాయక బృందాలు, కళాకారులను ప్రోత్సహించడం కోసం వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ స్టాల్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం కింద హస్తకళలు, కళాఖండాలు,వస్త్రాలు, చేనేత వస్త్రాలు, సాంప్రదాయ వస్త్రాలు,స్థానిక వ్యవసాయ ఉత్పత్తులు (మిల్లెట్ల్‌తో సహా), ప్రాసెస్డ్, సెమీ ప్రాసెస్డ్ ఫుడ్స్ మార్కెట్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మందా శ్రీనివాసులు, మందా కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, సుందరశెట్టి సుజి, తూమాటి తిరుపతిస్వామి, కామినేని ఉదయలక్ష్మి, కటకం మనోజ్‌కుమార్, దేవళ్ళ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కావలి శివాలయంలో ధ్వజావరోహణం, అన్నసంతర్పణ



**కావలి, మార్చి 12 ప్రభాతవార్త :** కావలి శివాలయంలో మంగళవారం ధ్వజావరోహణం కార్యక్రమం వైభవంగా జరిగింది. సంతానం లేని వారికి ధ్వజావరోహణ ప్రసాదాన్ని ఆలయ అనువంశిక అర్చకులు ఎ.ఆర్. శశిధర్ గురుకుల్ అందజేశారు. మహిళలు ఎక్కువగా పాల్గొ న్నారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్రీ శివగామిని సమేత ఆనంద నటరాజ స్వామి సాంస్కృతిక సేవా సంఘం వారి సౌజన్యంతో అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. భక్తులు ఎక్కువగా పాల్గొన్నారు.

## సిసి రోడ్డుకు శంఖుస్థాపన



**వింజమూరు,మార్చి12,ప్రభాతవార్త :** వింజమూరు మండలం శంఖవరం పంచాయతీ పరిధిలోని వెంకటాద్రిపాళెంలో మంగళవారం సిసిరోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన గావించారు. పంచాయతీ ఉపసర్పంచ్ తాటిబోయిన మాల్యాద్రి యాదవ్, వైసిపి నాయకులు భోగిరెడ్డి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని రహదారుల ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో వెంకటాద్రి పాళెంలో 10లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. గ్రామంలో సక్రమమైన రహదారులు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తించి ఉదయగిరి వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో సచివాలయానికి మంజూరుచేసిన నిధులతో గ్రామంలో సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని సూచించారని సర్పంచ్ భోగిరెడ్డి మల్లీశ్వరి గ్రామస్తుల అభ్యర్థనతో రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీపిఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన వైద్య విభాగం



**నెల్లూరు మార్చి 12, ప్రభాతవార్త-వైద్యం :** రాజ్యసభ సభ్యుడు, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, తెలుగుదేశం వైద్య విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ సిరాజ్, జిల్లా పారామెడికల్ మహిళా విభాగం అధ్యక్షురాలు సుకన్యల ఆధ్వర్యంలో పలువురు కార్యవర్గ సభ్యులు, ఆ విభాగాలకు చెందిన సిబ్బంది, నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వీపిఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకి శాలువాలు కప్పి, పూలబొక్కేని అందచేసి సన్మానించారు. ఈ సందర్భగా సిరాజ్ మాట్లాడుతూ సపేవాభావం కలిగిన వేమిరెడ్డి లాంటి వ్యక్తులని ఎంపీగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నాడు. ఈ కార్యక్రమంలో ఖాజామెహిద్దీన్, నాయబ్‌రసూల్, హరిప్రసాద్, ధనలక్ష్మి, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.ప్రభాకర్‌రెడ్డిని కలిసిన రూరల్ నియోజకవర్గ మైనార్టీ నేతలురాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని రూరల్ నియోజకవర్గానికి చెందిన 32వ డివిజను మైనార్టీ నేత ఆసిఫ్‌బాషా ఆధ్వర్యంలో పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు ఆయననివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారు వీపిఆర్‌ని శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. మీకు గెలుపుకు ముస్లిం మైనార్టీలంతా కృషి చేస్తామన్నాడు. ఈకార్యక్రమంలో పలువురు ముస్లింలు పాల్గొన్నారు.వీపిఆర్‌ని కలిసిన టీఎన్‌టియుసి నేతలురాజ్యసభ సభ్యుడు, టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న ఆయన నివాసంలో టీఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకి శాలువా కప్పి, పూలబొక్కేలని అందచేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజేష్, ఆనంద్‌కుమార్, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు



**నెల్లూరు మార్చి 12, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని దర్గామిట్టలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుబంధంగా క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు మంగళవారం డీఎంఈ డాక్టర్ నరసింహ నెల్లూరు వచ్చారు. ఆయన మెడికల్ కళాశాలతోపాటు జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేశాడు. అనంతరం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వసుంధరాదేవి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసిందన్నాడు. ప్రతి ఏడాది క్యాన్సర్ రోగులు పెరుగుతున్న దృష్ట్యా ప్రతి జిల్లాలో క్యాన్సర్ ఇన్స్‌స్టిట్యూట్‌లను ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నటు తెలిపాడు. అందులో భాగంగా నెల్లూరులో ఉన్న వనరులు గురించి పరిశీలించారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నడుస్తున్న క్యాన్సర్ ఇన్స్‌స్టిట్యూట్ గురించి కూడా తెలుసుకున్నారు. ప్రతిపాదనలు కలెక్టర్‌తో చర్చించి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నాడు. మెడికల్ కళాశాలలో వసతులు కల్పనకు అనుమతిఈ సందర్భంగా డాక్టర్లు, వైద్య విద్యార్థులు మెడికల్ కళాశాలలో అదనపు వసతుల కోసం డీఎంఈకి వినతిపత్రం ఇచ్చారు. కళాశాలలో లెక్చరర్ గ్యాలరీ, ప్రొజెక్టర్, టీచింగ్ ఎయిడ్స్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే వీటన్నింటికీ డీఎంఈ అప్రూవల్ ఇచ్చారు. మెడికల్ కళాశాల ఆసుపత్రి అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానన్నాడు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేంద్ర, ఆసుపత్రి ఏడీ కళారాణి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ మస్తాన్‌బాష తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రష గవర్నర్ జిల్లా పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు



**నెల్లూరు అర్బన్,మార్చి12,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్‌పర్యటనకు సంబంధించిన ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు.మంగళవారం సాయంత్రం నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రంలో గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కలెక్టర్,ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి పరిశీలించారు.కళాక్షేత్రంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు,కార్యక్రమం నిర్వహణపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.నగరంలో గవర్నర్ ప్రయాణించే మార్గాల్లో ట్రాఫిక్ క్లియరెన్స్,బందోబస్తు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్,ఏఎస్పి సౌజన్య,డిఆర్‌డిఎపిడి సాంబ శివారెడ్డి,సోషల్ వెల్ఫేర్ డిడి రమేష్,డిఎంఅండ్‌హెచ్ఓ పెంచలయ్య,డిసిహెచ్‌ఎస్ రమేష్‌నాథ్, అడిషనల్ కమిషనర్ శర్మద తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిత్ర పోస్టులకు ఇంటర్వ్యూలు



**నెల్లూరు మార్చి 12, ప్రభాతవార్త-వైద్యం :** ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తు చేసుకున్న ఆరోగ్య మిత్ర పోస్టులకు మంగళవారం సంతపేటలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. 18పోస్టులకు గాను 54మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య, జిల్లా అసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ రమేష్‌నాథ్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ తదితరులతో కూడిన కమిటీ సభ్యులు ఈ ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ మాట్లాడుతూ మెరిట్ జాబితాను సిద్ధం చేస్తున్నామని, ఎంపికయిన వారి వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచుతామన్నారు.

## అంకమ్మమాను వద్ద ప్రత్యేక పూజలు

**ఆత్మకూరు,మార్చి12,ప్రభాతవార్త :** రాష్ట్ర సమాచార హక్కు కమీషనర్‌గా ఆత్మకూరు పట్టణానికి చెందిన డాక్టర్ అల్లారెడ్డి ఉదయ్ భాస్కర్‌రెడ్డి మంగళవారం ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం పట్టణంలోని వారి నివాసం వద్ద గల అంకమ్మమాను వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి వద్ద బాధ్యతలు స్వీకరించిన ఉదయ్‌భాస్కర్‌రెడ్డి అనంతరం విజయవాడలో ఆత్మకూరు ఎమె మ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ని కలిశారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలో అల్లారెడ్డి కుటుంబ సభ్యులతో కలసి అంకమ్మమాను వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.




## నియోజకవర్గంలో ఆధ్యాత్మికాభివృద్ధికి కృషి చేస్తాం -ఎమ్మెల్యే



**ఆత్మకూరు, మార్చి12,ప్రభాతవార్త :** నియోజకవర్గంలో ఆధ్యాత్మికాభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని ఇప్పటికే తిరుమల, తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలో ఇప్పటివరకు 77దేవాలయాలకు నిధులు మంజూరు చేశామన్నారు. నాలుగు దేవాలయాలకు దేవాదాయశాఖ ద్వారా నిధులు మంజూరు చేయించినట్లు ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి క్యాంప్ కార్యాలయంలో దేవాదాయశాఖ శ్రీవాణి ట్రస్ట్ కోఆర్డినేటర్‌తో కలసి తొలివిడతలో మంజూరై నిర్మాణాలను ప్రారంభించిన దేవాలయాలకు నిధులు మంజూరు కావడంతో ఆయా ఆలయాలకు సంబంధించిన చైర్మెన్లకు చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ సపైఊఆత్మకూరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల కోసం ప్రజాప్రతినిధులు, నాయకులు 100 దేవాలయాల వరకు దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో తొలి విడతలో 58 ఆలయాల నిర్మాణాలనకు అనుమతులు మంజూరు చేశారన్నారు. నిర్మాణాలు ప్రారంభిం చి ఆలయాలకు మంజూరైన నగదు సపైఊచెక్కులను అందజేశామన్నారు. 2వ విడతలో 19 ఆలయాల నిర్మాణాలకు అనుమతులు మంజూరయ్యాయని దీంతో మొత్తం 77 దేవాలయాలు మంజూరు కావడం జరిగిందన్నారు. ప్రతి పంచాయతీలో ఒక దేవాలయ నిర్మాణం కోసం 10లక్షల నిధులు మంజూరు చేసేందుకు శ్రీవాణి ట్రస్ట్ తెలపడంతో ఆత్మకూరు నియోజకవర్గం నుంచి అత్యధికంగా ఆలయ నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయన్నారు. చేజర్ల మండలం కోటితీర్థం , సంగంలోని సంగమేశ్వరాలయం, సోమశిలలోని సోమేశ్వరాలయాల అభివృద్ధికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేసినట్లు వివరించారు.

## రైతన్నల కష్టం చూడలేక పొలాలకు ట్యాంకర్లతో నీటిని అందిస్తున్న పసుపులేటి



**కావలి రూరల్, మార్చి 12 ప్రభాతవార్త :** చేతికొచ్చిన పంట నీళ్లు లేక ఎండిపోతుంటే కావలి రూరల్ మండలం కొత్తసత్రం గ్రామానికి చెందిన పలువురు రైతులు పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ వద్దకు వచ్చి తమ ఆవేదనను వ్యక్తం చేశారు.స్పందించిన ఆయన వెంటనే కొత్తసత్రం గ్రామంలోని పలు పొలాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందజేసి రైతులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడారు. చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందిస్తామన్న ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం కంటికి కట్టినట్లు కనిపిస్తుందన్నారు. రైతు కంట కన్నీరు దేశ భవిష్యత్‌కే ఎంతో దెబ్బ అని తెలిపారు. రైతు బాగుంటేనే దేశం సస్యశ్యామలంగా వుంటుందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గంలో సాగు,తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ట్యాంకర్ల ద్వారా నీరు అందించడంతో పసుపులేటికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## కస్తూరీభా గాంధీ బాలికల విద్యాలయ ప్రవేశానికి దరఖాస్తులు



**అనుమసముద్రంపేట, మార్చి12,ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో ప్రనవేశం పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్స్‌పాల్‌శ్రీలక్ష్మమ్మ తెలిపారు. ఆమె మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక కస్తూరీభా గాంధీ బాలికల విద్యాలయంలో 2024-25 విద్యాసంవత్సరంలో 6నుండి ఇంటర్మీడియట్ బైపిసి, మొదటి సంవత్సరం ప్రవేశానికి మంగళవారం నుండి ఏప్రిల్ 14వరకు ఆన్‌లైన్‌లో ఎపికెజిబివి , ఎపిసిఎఫ్ఎస్ఎస్ ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసే సమయంలో విద్యార్థి ఆధార్, కుటుంబ సభ్యుల ఆధార్, కుల, ఆదాయ సర్టిఫికేట్స్, రేషన్‌కార్డుతోపాటు పాస్‌ఫోటో సమర్పించాలని కోరారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8500480455కు కాల్ చేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్స్‌పాల్ కోరారు.

## ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి



**వరికుంటపాడు,మార్చి 12,ప్రభాతవార్త :** టీడీపీ,జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ విజయమే లక్ష్యంగా 15న జరుగనున్న ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలనీ టీడీపీ మండల కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావు కోరారు.మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయం లో మండల నేతలతో సమీక్ష ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 వ తేది మండల కేంద్రం కు టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ రానున్నరనీ టీడీపీ ,జనసేన కార్యకర్తల పరిచయ కార్యాక్రమము జరుగుతుందనీ,కాబట్టి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,జనసేన నాయకులు,కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో జెడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర,వైస్ ఎంపిపి మధు,టి.కొండారెడ్డిపల్లి సర్పంచ్ యేనుగు వెంకటేశ్వర్లు రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్,తెలుగుయువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మినారాయణ,మండల బిసి సెల్ అధ్యక్షుడు మానం కొండలరావు,నాయకులు,చంద్రా వెంకయ్య, అంద్రా బాలగురవారెడ్డి,గంగవరపు పుల్లయ్యనాయుడు,కామెపల్లి వెంకటరత్నం,బోగినేని శ్రీనివాసులు,పోకా మహేష్,గుంటుపల్లి నాగభూషణం,పాలకొల్లు భాస్కర్‌రెడ్డి,నాదెండ్ల రాజా,గుంటుపల్లి వెంగమనాయుడు,రమేష్,ఆరెకొండ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.